

ఖమ్మంలో జెండా వందనం చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రంగారెడ్డిలో జెండావందనం చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, హనుమకొండలో అమరులకు నివాళులర్పిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంచిర్యాలలో జెండా వందనం చేస్తున్న ప్రభుత్వం సలహాదారు హర్కర వేణుగోపాల్



హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, హర్యానా మాజీ గవర్నర్ దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, బీజేపీ నాయకులు

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జెండా వందనం చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

అభివృద్ధి పథంలో తెలంగాణ

- హరిత ఇంధనంగా రాష్ట్రం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

ఖమ్మం/రంగారెడ్డి/మహబూబాబాద్/మంచిర్యాల, సెప్టెంబర్ 17 (విజయక్రాంతి): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17న భారతదేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య పాలనలోకి అడుగుపెట్టిన తెలంగాణ 1,000 రోజుల ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం ఉద్యమించిన యోధుల వెలకట్టలేని త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం పూర్తి చేసుకున్న పాలనలో పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యతనిచ్చామని తెలిపారు. తెలంగాణ అమరవీరులు జర్పుల సురేష్, మీనా వేణు, వెంపడి రామకృష్ణ, ఎస్కే మహమూద్ పాషా, యన్మందుల వేణుగోపాల్‌ల కుటుంబసభ్యులను సత్కరించారు. అనంతరం వ్యవసాయ, ఉద్యానవన, డీఆర్డీఏ, సంక్షేమం, వైద్య ఆరోగ్య, అటవీ, విద్యా, ఎస్సీ/ఎస్టీ/బిసి/మైనారిటీ సంక్షేమం, విద్యుత్, సైబర్ నేరాలు, టిజిఆర్టీసీ, పౌరసరఫరాలు, మోడల్ స్కూల్స్ శాఖలచే ఏర్పాటుచేసిన స్టాళ్లను డిప్యూటీ సీఎం పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టిఎస్, సీపీ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (కొంగరకలాన్) వద్ద తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మంత్రి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలు, రైతుల రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం వంటి సంక్షేమ ఫలాలను అర్హులందరికీ పారదర్శకంగా అందిస్తున్నామని వివరించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ అమరులు శేఖర్ రెడ్డి, సిరిపురం యాదగిరి, కాకి కుమార్, దినేష్ చంద్రల కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీయూఎఫ్ఐ డీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, డీఎఫ్ఓ శివ ఆశిష్ సింగ్, డీసీపీ బి. రాజేశ్, డిఆర్ఓ శారద దేవి, ఏవో సునీల్ పాల్గొన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేవారు. ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు మంచిర్యాల కలెక్టరేట్‌లో కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ ఎగ్గడి భాస్కర్ లతో జాతీయ జెండావిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, అదనపు కలెక్టర్లు చంద్రయ్య, రాములు, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ ఆలీ పాల్గొన్నారు.

యూట్యూబర్ వైష్ణవి భర్త హత్య

- నిజామాబాద్‌లో కత్తితో పొడిచి చంపిన వైష్ణవి అన్న
- కొన్ని నెలల క్రితమే వైష్ణవిని హత్య చేసిన హరిబాబు

నిజామాబాద్, సెప్టెంబర్ 17 (విజయక్రాంతి): నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం యూట్యూబర్ వైష్ణవి భర్త హరిబాబును ఆమె అన్న సంతోష్ దారుణంగా హత్య చేశాడు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన హరిబాబు తన భార్య, యూట్యూబర్ వైష్ణవిని కొన్ని నెలల క్రితం దారుణంగా హత్య చేసి పరారయ్యాడు. వైష్ణవి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో హరిబాబును పోలీసులు అరెస్టు చేశారు. కొన్ని రోజుల తర్వాత హరిబాబు బెయిల్ మీద బయటకు వచ్చాడు. ఈ క్రమంలోనే నిజామాబాద్‌లో గురువారం నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన వైష్ణవి అన్న సంతోష్ కత్తితో దాడి చేసి, హత్య చేశాడు. కారులో వచ్చిన సంతోష్.. హరిబాబును వెంబడించి హత్య చేసి, ఆ తర్వాత అదే కారులో పరారైనట్టు తెలిసింది. కాగా ఈ హత్యకు పాల్పడిన అనంతరం వైష్ణవి అన్న సంతోష్ తానే హత్య చేశానని సెల్ఫీ వీడియో విడుదల చేశాడు. తన చెల్లికి జరిగినట్టు మరెవరికి జరుగొద్దనే ఇలా చేశానని చెప్పాడు. పోలీస్ స్టేషన్‌లో లొంగిపోతున్నట్టు తెలిపాడు.

ఏసీబీకి చిక్కిన కీసర ఖాకీలు

(మొదటి పేజీ తరువాయి)

పట్టుకుని కేసు నమోదు చేశారు. స్టేషన్ బెయిల్ ఇవ్వాలన్న, దందా సాఫీగా సాగాలన్న తమకు రూ.పది లక్షలు ఇవ్వాలని కీసర సీఐ ఆంజనేయులు, ఎస్సై జ్ఞానేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. అంతేగాక బిర్యానీలు, మందు బాటిళ్లు తీసుకురావాలని వేధించారు. రూ.5 లక్షలకు బేరం కుదుర్చుకున్న బాధితుడు.. ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బుధవారం అర్ధరాత్రి రాంపూర్ చెరువు వద్ద కారులో ఎస్సై జ్ఞానేందర్‌రెడ్డి బాధితుడి నుంచి రూ.ఐదు లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులను గమనించిన ఎస్సై అక్కడి నుంచి పరుగులు తీసినట్టు తెలిసింది. గణేష్ నిమజ్జనం డ్యూటీలో ఉన్న సమయంలోనే ఎస్సై లంచం స్వీకరించారు. సీఐ కూడా అక్కడే నిమజ్జనం విధుల్లో ఉన్నారు. దీంతో ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కీసర పోలీస్ స్టేషన్‌లో సోదాలు చేశారు. హైదరాబాదులో సీఐ, ఎస్సైల ఇళ్లలోనూ ఏసీబీ సోదాలు జరిగాయి. సీఐ ఆంజనేయులు సూచన మేరకే ఎస్సై జ్ఞానేందర్‌రెడ్డి లంచం స్వీకరించినందున ఇద్దరిపై కేసు నమోదు చేసి నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరు పరిచామని అధికారులు తెలిపారు. కీసర సీఐ ఏసీబీకి దొరకడంతో ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చి టపాకాయలు పేల్చి సంబురాలు చేసుకున్నారు.

చేవెళ్లలో పట్టుబడ్డ అధికారులు..

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సబ్ ట్రెజరీ కార్యాలయంలో రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి నుంచి రూ.2.50 లక్షలు డిమాండ్ చేసిన ఎస్టీవో ఎం లక్ష్మణ్, అసిస్టెంట్ ఎస్టీవో కే అనురాధ, ఆమె పీఏ అంజయ్య ఏసీబీకి పట్టుబడ్డారు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా గురువారం చేవెళ్ల ఎస్టీవో కార్యాలయంలో దాడులు నిర్వహించారు. బాధితుడి నుంచి ఎస్టీవో లక్ష్మణ్ రూ.లక్ష, అసిస్టెంట్ ఎస్టీవో అనురాధ రూ.50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. అలాగే అనురాధ పీఏ జంగయ్య అలియాస్ చిన్న అనే వ్యక్తి ద్వారా రూ.50 వేలు తీసుకోవడంతో అతడిని కూడా అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన అధికారుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

28నుంచి పట్టభద్రుల నమోదు

- రెండు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల ఎన్నికలకు కసరత్తు
- షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (విజయక్రాంతి): రాష్ట్రంలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదు ప్రక్రియకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఈ నెల 28న ఓటర్ల నమోదుకు పబ్లిక్ నోటీసు జారీ కానుండగా, నవంబరు 6 వరకు పట్టభద్రుల నుంచి ఫారం 8 దరఖాస్తులు స్వీకరిస్తారు. నవంబరు 25న రెండు నియోజకవర్గాల్లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తారు. నవంబరు 25 నుంచి డిసెంబరు 10వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరిస్తారు. డిసెంబరు 30న ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్, ఆన్‌లైన్‌లో లేదా పోస్టుద్వారా ధ్రువీకరణపత్రాలు జతపరిచి ఫారం–8 సమర్పించాలని సీఈవో సుదర్శన్‌రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. కాగా మహబూబ్‌నగర్–హైదరాబాద్–రంగారెడ్డి, వరంగల్–ఖమ్మం– నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాలకు ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయి.

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (GHMC)
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, 26–యాకుత్‌పురా, చార్మినార్ జోన్

ఇ–ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన–నిర్వహణ పనులు

NIT.No.17/EE–26/CRZ/GHMC/2026–27. పని పేరు: క్ర.సం. 1 నుండి 6. **అంచనా వ్యయం (రూ. లక్షలలో)** : రూ. 54.65 లక్షలు. **బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేదీ/ చివరి తేదీ & సమయం:** డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 18–09–2026న ఉ. 11.00గం. బిడ్ల స్వీకరణకు చివరి తేదీ: 26–09–2026న మ.3.00 గం. **అధికారి పేరు & చిరునామా, సెల్ నం.** శ్రీ ఆర్. యాదగిరి, EE ,సర్కిల్–26, చార్మినార్ జోన్, మస్తతి గ్రౌండ్, దరబ్‌జంగ్ కాలనీ, సంతోష్ నగర్, హైదరాబాద్. ఫోన్ నం. 9030478364. తదుపరి వివరాలను ఇ–ప్రొక్యూర్‌మెంట్ **www.tender.telangana.gov.in** వద్ద చూడవచ్చు.

సం/– ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, 26– యాకుత్‌పురా, CRZ, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

DIPR- Ro.No.10165-PP/CL/ADVT/2026-27, తేదీ: 17–09–2026

यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ శాఖ — టెక్నో క్రాఫ్ట్స్ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, బాలానగర్, మెయిన్‌రోడ్డు, హైదరాబాద్–500037, తెలంగాణ

తాకట్టు క్రింద వాహనం అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన

శ్రీమతి సుజాత రత్లావత్ నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయి 31–07–2026 నాటికి **రూ. 26,01,998.11 /–** (ఇరవై ఆరు లక్షల ఒక వేయి తొమ్మిది వందల తొంభై ఎనిమిది రూపాయల పదకొండు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలతో రాబట్టుకొనుటకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తాకట్టుపెట్టబడిన/ ఛార్జ్ చేయబడిన, బ్యాంక్ ద్వారా జప్తు విధానం ద్వారా స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన వాహనం " ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు " అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 07–10–2026న విక్రయించబడతాయని ప్రత్యేకించి రుణగ్రహీత (లు)/ హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వుధర మరియు బయానా డిపాజిట్, బిడ్ పెంపుదల కూడా దిగువ ఇవ్వబడింది.

రుణగ్రహీత (లు)/ హామీదారు (లు) పేరు మరియు చిరునామా: 1. శ్రీమతి సుజాత రత్లావత్, భర్త రవి రత్లావత్, ఇంటి నం. 9–1–202/140, వాంబే కాలనీ, లక్ష్మీగూడ, హనుమాన్ టెంపుల్ దగ్గర, రోడ్ నం.6, కాటేదాన్, కె.వి.రంగారెడ్డి, హైదరాబాద్–500077 మరియు **2. శ్రీమతి సుజాత రత్లావత్, భర్త రవి రత్లావత్,** P.No.845, గ్రౌండ్ ఫ్లోర్, సెక్రటేరియట్ కాలనీ, గోల్డెన్ టెంపుల్, మణికొండ, హైదరాబాద్–500089 మరియు **3. శ్రీమతి సుజాత రత్లావత్, భర్త రవి రత్లావత్,** ఇం.నం. 5–96, కాంచిరావుపల్లె, పెబ్బేరు, వనపర్తి, తెలంగాణ–509120.

వాహనం వివరణ

క్ర. సం.	వాహనం వివరణ	వివరాలు	రిజర్వు ధర / బయానా/ బిడ్ పెంపుదల
1	రిజిస్ట్రేషన్ నెంబరు	TG 13 T 2702	
2	నమోదిత యజమాని	శ్రీమతి రత్లావత్ సుజాత	Rs.17,10,000/- (పదిహేడు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)
3	రిజిస్ట్రేషన్ తేదీ	12.12.2024	
4	వాహనం తరగతి / రంగు	Maxi Cab/White	
5	వినియోగించిన ఇంధనం	Diesel	
6	తయారీ / మోడల్	Toyota Innova Crysta 2.4G (GX+ MT) BSVI-PH2-8-Seater	Rs.1,71,000/- (ఒక లక్ష డెబ్బై ఒక్క వేలత రూపాయలు మాత్రమే)
7	ఛాసిస్ నెంబరు	MBJJB8EM9016733781024	
8	ఇంజిన్ నెంబరు	2GDA840449	Rs.17,100/- (పదిహేడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే)
9	తయారీ నెల / సంవత్సరం	10/2024	
10	RTA	RTA-Hyderabad-WZ-TG013	

ఇ- వేలం తేదీ మరియు సమయం: 07–10–2026 మ. 12.00 గం. నుండి మ. 03.00 గం.
(5 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ–వేలం వెబ్‌సైట్– **https://www.bankeauctions.com**
బయానా దాఖలుకు చివరి తేదీ : 07–10–2026న ఉ. 11.00 గం. వరకు
వాహనాల తనిఖీ కొరకు తేదీ మరియు సమయం: 05–10–2026న ఉ. 11.00 గం.నుండి సా. 04.00 గం.
బయానా మరియు బిడ్ మొత్తం చెల్లింపు కొరకు బ్యాంకు ఖాతా & IFSC కోడ్ వివరాలు **- 560001980050000; IFSC Code- UBIN0556009.**
ఖాతా పేరు/ శాఖ-ఇన్‌వార్డ్ RTGS/అస్సెట్ రికవరీ శాఖ, హైదరాబాద్

లాగిన్ ఐడి & పాస్‌వర్డ్, డేటా అప్‌లోడింగ్ బిడ్ డాక్యుమెంట్స్ దాఖలు, ఆన్‌లైన్‌లో శిక్షణ/ ప్రదర్శన , ఇంటర్ సే బిడ్డింగ్ మొ.వాటిలో సహాయం కావలసిన ఆసక్తిగల బిడ్డర్లు సంప్రదించండి: **https://www.bankeauctions.com, M/s. C1 India Pvt Ltd, టెలీ: హెల్ప్‌లైన్ నం.7291981124/25/26 మొబైల్ నం.: 9948182222, శ్రీ ధరణి కృష్ణ, హెల్ప్‌లైన్ ఇ–మెయిల్ ఐడి: dharani.p@c1india.com & support@bankeauctions.com.**
ఆన్‌లైన్ ఇ–వేలం బిడ్ ఫారం కలిగిన ఇ–వేలం టెండరు డాక్యుమెంట్, డిక్లరేషన్, ఆన్‌లైన్ ఇ–వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ నిబంధనలు https://www.bankeauctions.comలో లభిస్తాయి.
బిడ్ దాఖలుకు ముందు వాహనం యొక్క కండీషన్ మరియు డాక్యుమెంటేషన్ గురించి తనిఖీ చేసుకొని మరియు సంతృప్తి చెందుట ఆసక్తిగల బిడ్డర్ల బాధ్యత. ఎవరైనా వ్యక్తి లేదా కార్పొరేట్ పాల్గొన్నప్పుడు అన్ని విధాలుగా అమ్మకం క్రింద ఆస్తిని ప్రభావితం చేయు క్లెయిమ్‌లు / బకాయిలు మరియు అప్పులుగా తమకు తాము బిడ్డర్లు సంతృప్తి చెందినట్లుగా భావించగలరు.
బ్యాంకుకు తెలిసిన ఉత్తమ పరిజ్ఞానం మేరకు ఆస్తి / వాహనంపై ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు. అయితే కాగోరు బిడ్డర్లు వేలానికి ఉంచబడిన తాకట్టు రుణభారాలు మరియు ఆస్తిని ప్రభావితం చేయు క్లెయిమ్‌లు / హక్కులు / బకాయిలు గురించి తమ బిడ్ దాఖలుకు ముందు తమ స్వంత విచారణలు చేసుకోవలెను. ఇ–వేలం అమ్మకం ఎటువంటి ప్రాతినిధ్యం వహించదు మరియు ఆస్తి అమ్మకానికి బ్యాంకు ఏదేని నిబద్ధత లేదా ఏదేని ప్రాతినిధ్యం కలిగిఉన్నట్లుగా భావించరాదు. ఏదేని మూడవ పార్టీ క్లెయిమ్‌లు / హక్కులు / బకాయిల కొరకు ఏవిధంగాను బ్యాంకు బాధ్యత వహించదు.
వేలం సంబంధిత విచారణల కొరకు శాఖను సంప్రదించండి లేదా ఇ–మెయి **ubin0556009@unionbankofindia.bank.in**కు ఇ–మెయిల్ చేయండి. లేదా సంప్రదించండి **చీఫ్ మేనేజర్, యతీష్ భట్ (8077983839) / డీలింగ్ ఆఫీసర్, రాజశేఖర్ (9000047286)**

తేదీ: 03-09-2026, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత సంతకందారు,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ARB

Repco Home Finance — **REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
హైదరాబాద్ శాఖ: 102, MHR హౌస్, నం. 7–1–621/274, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్–500038.

రుణగ్రహీతలు/ హామీదారులకు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు

క్ర.సం.1: **రుణగ్రహీత: శ్రీ తాళ్ళపూడి శ్రీనివాస రావు,** తండ్రి: శ్రీ టి. నరసింహారావు, ఇం.నెం. 1–17/1F, ఫ్లాట్ నెం. 203, రోడ్ నెం. 2, అయ్యప్ప స్వామి దేవాలయం వెనుక లైన్, కమలా నగర్, కాప్రా, హైదరాబాద్ – 500 062 **మరియు** మెసర్స్ శ్రీనివాస టెంట్ హౌస్, ఇం.నెం. 1–1–27/44P, అశోక్ మనోజ్ నగర్, కాప్రా – 500 062 **మరియు** ఫ్లాట్ నెం. 205, 2వ అంతస్తు, RNR రెసిడెన్సీ, విశాల్ ఆర్కేడ్, ఇం.నెం. 1–7–2/37/205, కమలా నగర్, రాధిక థియేటర్ దగ్గర, కాప్రా– 500 040. **సహ-రుణగ్రహీత : శ్రీమతి తాళ్ళపూడి విజయలక్ష్మి,** భర్త: శ్రీ టి. శ్రీనివాసరావు, ఇం.నెం. ఇం.నెం. 1–17/1F, ఫ్లాట్ నెం. 203, రోడ్ నెం. 2, అయ్యప్ప స్వామి దేవాలయం వెనుక లైన్, కమలా నగర్, కాప్రా, హైదరాబాద్ – 500 062 **మరియు** మెసర్స్ శ్రీనివాస క్యాటరింగ్, ఫ్లాట్ నెం. 158, సాయి నగర్, దమ్మాయిగూడ–500 083 **మరియు** ఫ్లాట్ నెం. 205, 2వ అంతస్తు, RNR రెసిడెన్సీ విశాల్ ఆర్కేడ్, ఇం.నెం. 1–7–2/37/205, కమలా నగర్, రాధిక థియేటర్ దగ్గర, కాప్రా– 500 040. **డిమాండ్ నోటీసు తేదీ:** 27.08.2026; **NPA తేదీ:** 29.05.2026; **లోన్ అకౌంట్ నం. AHL10070138003925(App.No. 246616),** తేదీ: **21.05.2024** ఫ్లాట్– రీసేల్ కొనుగోలు స్కీమ్ క్రింద రూ. **29,99,000/–** మంజూరు చేయబడినవి. **బకాయి మొత్తం: రూ. 29,92,943** మరియు **14.08.2026** నుండి దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలతో సహా.
ఆస్తి వివరణ: ఫ్లాట్ షెడ్యూల్:తెలంగాణ, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా, కాప్రా సర్కిల్ & మండలం లిమిట్స్ పరిధిలో కాప్రా కమలానగర్ వద్దగల సర్వే నం. 317 & 458లో నం. C–37 & C–34/1 కలిగిన ఫ్లాట్‌పై నిర్మించిన 35 చ.గజాల (513 చ.గజాల మొత్తంలో) విస్తీర్ణపు భూమి దామాషా అవిభాజ్యవాటాతో సహ RNR రెసిడెన్సీ విశాల్ ఆర్కేడ్‌గా పిలువబడే భవనంలో కామన్ ఏరియాలు కలుపుకుని 830 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో (ఇం.నం.1–7–2/37/205), 2వ అంతస్తులో ఫ్లాట్ నం. 205 యావత్తూ మరియు **సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ.
భూమి షెడ్యూల్: తెలంగాణ, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా, కాప్రా సర్కిల్ & మండలం లిమిట్స్ పరిధిలో కాప్రా కమలానగర్ వద్దగల సర్వే నం. 317 & 458లో నం. C–37 & C–34/1 కలిగిన ఫ్లాట్‌పై నిర్మించిన 513 చ.గజాల విస్తీర్ణపు భూమి యావత్తూ మరియు **సరిహద్దులు: భూమి సరిహద్దులు:** ఉత్తరం: 30'వెడల్పు రోడ్డు, దక్షిణం: మల్కాజ్‌గిరి గ్రామ సరిహద్దు, తూర్పు: ఫ్లాట్ నం.సి–34 పార్ట్, పడమర: 66'వె.రోడ్డు.

క్ర.సం.2: **రుణగ్రహీత: శ్రీ కోడి రాజశేఖర్,** తండ్రి: శ్రీ కె. భిక్షపతి, ఇం.నెం. 3–1–95, ఫ్లాట్ నెం. 44, సాయి రామ్ నగర్ కాలనీ, రోడ్ నెం. 2, ఎల్.బి. నగర్, రంగారెడ్డి జిల్లా – 500074 **మరియు** మెసర్స్ రక్షా డెవలపర్స్, నెం. 16–11–20/7/G, TV టవర్ ఎదురుగా, సలీమ్ నగర్, మలక్‌పేట్, హైదరాబాద్–500 036. **సహ–రుణగ్రహీత : శ్రీమతి కోడి మేఘన,** భర్త: శ్రీ కె. రాజశేఖర్, ఇం.నెం. 3–1–95, ఫ్లాట్ నెం. 44, సాయి రామ్ నగర్ కాలనీ, రోడ్ నెం. 2, ఎల్.బి. నగర్, రంగారెడ్డి జిల్లా – 500074 **మరియు** మెసర్స్ శ్రీ సాయిలక్ష్మి క్లాత్ ఎంపోరియమ్స్, నెం. 7–1–613/9, అమీర్‌పేట్, హైదరాబాద్– 500 038. **హామీదారు: శ్రీ హూర్ రజా షఫీ సయ్యద్,** తండ్రి: ఇబ్రహీం షఫీ సయ్యద్, ఇం.నెం. 22–2–308, 3వ అంతస్తు, కుల్సుమ్ విల్లా, నూర్ ఖాన్ బజార్, సైదాబాద్– 500 024 **మరియు** మెసర్స్ ఇంటీరియర్ డిజైనింగ్ వర్క్స్, ఇం.నెం. 22–2–308, 3వ అంతస్తు, కుల్సుమ్ విల్లా, నూర్ ఖాన్ బజార్, సైదాబాద్–500 024. **డిమాండ్ నోటీసు తేదీ:** 28.08.2026; **NPA తేదీ:** 29.07.2026; **లోన్ అకౌంట్ నం. 1381860001744,** తేదీ: **19.06.2015** ఇల్లు/ఫ్లాట్ నిర్మాణం స్కీమ్ క్రింద రూ. **32,00,000/–** మంజూరు చేయబడినవి. **బకాయి మొత్తం: రూ. 32,57,146** మరియు **27.08.2026** నుండి దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలతో సహా.
ఆస్తి వివరణ: ఆర్.ఆర్.జిల్లా, సరూర్‌నగర్, బహదూర్‌గూడ గ్రామం, శివపురి కాలనీ (సాయినగర్ కాలనీ) వద్దగల బ్లాక్ నం.1 వార్డు నం. 3 పరిధిలో సర్వే నం. 43లో 1275.0 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన 190.00 చ.గజాలు లేదా 158.85 చ.మీటర్ల విస్తీర్ణం, ఫ్లాట్ నం. 44 పార్ట్‌పై కొత్తగా నిర్మించిన ఇల్లు యావత్తూ మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నం. 43, దక్షిణం: ఫ్లాట్ నం. 45, తూర్పు: ఫ్లాట్ నం. 44 పార్ట్, పడమర: 25'వె.రోడ్డు.

రెప్కో హోం ఫైనాన్స్ లిమిటెడ్‌కు సదరు రుణం తిరిగి చెల్లింపు కొరకు సెక్యూరిటీగా మీరు రుణ ఒప్పందం ఎగ్జిక్యూట్ చేశారు మరియు పైన వివరించిన ఆస్తి యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయుట ద్వారా న్యాయోచిత తనఖా కూడా కల్పించారు. రుణం తిరిగి చెల్లింపులో మీరు విఫలమైనందున మీరు అదనపు వడ్డీకూడా చెల్లించుటకు బాధ్యులవుతారు. దానిపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలతో పై బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/ హామీదారులను కోరుతూ పైన తెలిపిన తేదీలలో చట్టం క్రింద కంపెనీ నోటీసు జారీ చేసింది. రిజిస్టర్డ్ పోస్ట్ విత్ ఎక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా మీ అందరికీ నోటీసు పంపబడింది. రుణం తిరిగి చెల్లింపులో మీరు విఫలమైనందున మరియు ఖాతా నిర్వహణలో క్రమరాహిత్యానికి పాల్పడినందున మీకు నోటీసు పంపించుటకు చింతిస్తున్నాము. మేము మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించాము. మీరు పైన తెలిపిన మొత్తాన్ని మీరు చెల్లించవలసి ఉంటుంది. ఈ నోటీసు తేదీ నుండి 60 (అరవై) రోజులలోగా సదరు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా మీరు కోరబడుతున్నారు, లేని యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని తనఖాపెట్టిన సెక్యూర్డ్ ఆస్తులను కంపెనీ స్వాధీనం చేసుకుంటుంది. రెప్కో హోం ఫైనాన్స్ లిమిటెడ్ సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకొనుటకు లీజు అమ్మకం ద్వారా బదిలీ చేయుటకు హక్కు కలుపుకుని సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకొనుటకు హక్కును కలిగి ఉంది మరియు మీ నుండి రుణం నిమిత్తం పై అమ్మకం ప్రొసీడింగ్స్‌ను సర్దుబాటు చేస్తూ మరియు మీ నుండి సెక్యూర్డ్ ఆస్తుల నిర్వహణకు ఎవరేని వ్యక్తిని నియమిస్తుంది.
సెక్యూరిటైజేషన్ యాక్ట్‌లోని సెక్షన్ 13 (8) మీకు తెలియజేస్తున్నాము. సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం లేదా బదిలీ కొరకు నిర్ణయించిన తేదీలోగా ఏ సమయంలోనైనా మీ ద్వారా చెల్లించిన సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా భరించబడిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బకాయిలు చెల్లించినట్లైతే సెక్యూర్డ్ ఆస్తి బదిలీ లేదా అమ్మకం కొరకు ఏవిధమైన తదుపరి చర్యలు తీసుకోబడవు.

తేదీ: 18–09–2026 — అధీకృత అధికారి, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్